క్లుప్తంగా

200 మందికి కంటి వైద్య పరీక్షలు



విస్సన్నపేట: స్థానిక బీసీ కాలనీలో ఉన్న యెరుషాలేం ప్రేయర్ హాల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. విజయవాడకు చెందిన శ్రీషేరియనీ కంటి ఆస్పత్రి వైద్యుడు విశ్వనాథ్ వల్లూరి కంటి పరీక్షలు నిర్వహించారు. సుమారు 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు పాస్టర్ టి.జయపాల్ తెలిపారు.

మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ అంత్యక్రియలు పూర్తి

తిరువూరు: తిరువూరులో మృతిచెందిన మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ కంచి రామారావు అంత్యక్రియలు బుధవారం జరిగాయి. పట్టణంలో ఆయన మృతదేహాన్ని ప్రత్యేక వాహనంలో అంతిమయాత్ర నిర్వహించి స్వర్గపురి శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరిపారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ పిలుపు మేరకు దుకాణాలు మూసివేసి సంతాపం తెలిపారు. పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం

గంపలగూడెం: స్థానిక గాంధీ సెంటర్లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు ఆర్యవైశ్య సంఘం మండల శాఖ ఏకగ్రీవంగా తీర్మానించింది. వర్తక సంఘ భవనంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నాళ్ల చిన్న సత్యంబాబు అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. సెంటర్లో ఇప్పటికే గాంధీ విగ్రహం వద్ద విగ్రహదాత కుటుంబీకులు వదినేపల్లి విజయ్‌కుమార్ (బుజ్జి) సౌజన్యంతో మండప నిర్మాణం పూర్తి చేశామన్నారు. గాంధీ విగ్రహం పక్కనే అమరజీవి నిలువెత్తు విగ్రహం వర్తక సంఘం సౌజన్యంతో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఏప్రిల్ 30వ తేదీన ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీవాసవీకన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా అమ్మవారి కుంకుమ పూజ, గోసవీడు నుంచి గంపలగూడెం వరకు రథోత్సవం, మే నెలలో గంపలగూడెంలో నెమలి శ్రీ వేణుగోపాలస్వామి కల్యాణం నిర్వహించాలని తీర్మానించారు. సంఘ ప్రతినిధులు మైలవరపు రామాంజనేయులు, చారుగుండ్ల సుబ్బారావు, కోట నాగేశ్వరరావు, నేరెళ్ల చంద్రశేఖర్, శ్రీకాకుళపు జనార్ధన్, కాజా నాగేందర్‌రావు, నూకల నాగలక్ష్మణరావు, బొడ్డు నరసింహారావు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో పూజలు



తిరువూరు: స్థానిక శ్రీస్వామి అయ్యప్ప దేవాలయంలో స్వామివారి జన్మదిన వేడుకలు బుధవారం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేసి విశేష అర్చనలు జరిపారు. ఆలయ ప్రధానార్చకులు మూర్తిస్వామి ఆధ్వర్యంలో జరిగిన అష్టోత్తర శతనామార్చనలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ సంకా రాజారావు, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

విస్సన్నపేట: స్థానిక అయ్యప్పస్వామి మండల పీఠం వద్ద అయ్యప్పస్వామి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మండల పీఠం గురుస్వామి ఓలేటి దుర్గారావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్పస్వామి భక్తులు పాల్గొన్నారు.

పోతనపల్లిలో డ్రోన్ సర్వే

చాట్రాయి: సాంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్ సర్వే రైతులకు ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని పోతనపల్లి గ్రామంలో డ్రోన్ సర్వేని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విశ్వనాథరావు, సర్వేయర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

కేతనకొండ(ఇబ్రహీంపట్నం): మానవహక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు దయానంద్ అన్నారు. కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిలో బుధవారం జాతీయ మానవహక్కుల యాంటీ క్రైమ్ కౌన్సిల్ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ప్రాథమిక సూత్రాలు ఆచరించాలని సూచించారు. అనంతరం దయానంద్‌ను శాలువాతో సత్కరించారు. మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర చైర్మన్ సీహెచ్ రాజు, పాస్టర్ ఏలీషా, ముస్లిం మత గురువు మహ్మద్ అల్తాఫ్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ నేటి తరానికి స్ఫూర్తి



తిరువూరులో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి పేర్ని, ఎమ్మెల్యే రక్షణనిధి



మైలవరంలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, పక్కన నాయకులు



నూజివీడులో బాబూజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, తదితరులు

- మాజీ మంత్రి పేర్ని, ఎమ్మెల్యేలు
- ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి
- జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులు

తిరువూరు: దివంగత ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రాం పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేశారని, ఆయన నేటి తరానికి స్ఫూర్తి అని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నానీ) అన్నారు. స్థానిక నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణనిధితో కలిసి ఆయన పాల్గొన్నారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత ఉప ప్రధానిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్య్ర సమర యోధుడిగా తనదైన ముద్ర వేసుకున్న జగ్జీవన్‌రామ్ నేటి తరం నాయకులకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో గణనీయమార్పు వస్తోందని, వారి ఆర్థిక ప్రగతికి పథకాలు తోడ్పడుతున్నాయని పేర్ని పేర్కొన్నారు. తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్‌పర్సన్లు వెంకటేశ్వరి, విజయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ నాగనర్సిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, ఎంపీపీ గద్దల భారతి పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి పేర్ని, ఏపీ మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ కంచి రామారావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

మైలవరం: అణగారిన వర్గాల సంక్షేమానికి మాజీ ఉప ప్రధాని, దివంగత బాబూ జగ్జీవన్‌రామ్ చేసిన కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని మైలవరంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మైలవరం పాత యూనియన్ బ్యాంక్ సెంటర్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణ మంత్రిగా, ఉప ప్రధానిగా జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు కొనియాడారు. విద్యావేత్తగా, మచ్చలేని నాయకునిగా పట్టుదల నిండిన ఆత్మవిశ్వాసంతో ఎదిగి పేదల సేవే పరమార్ధంగా పని



కొండపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులు

చేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. మండలంలోని చంద్రాల, తోలుకోడు గ్రామాల్లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు.

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పూల మాలలువేసి నివాళులర్పించారు. ఇటువంటి మహనీయుడిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కొండపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద నాయకులు, వార్డు కౌన్సిలర్లు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జి.కొండూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ ఆధ్వర్యంలో బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. నాయకులు, అధికారులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కవులూరు గ్రామంలో సర్పంచ్ కొండా మరియమ్మ, ఎంపీటీసీ సభ్యుడు డోలా మధుబాబు, వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ చెరుకూరి సాంబశివరావులు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నూజివీడు: బాబూ జగ్జీవన్‌రామ్ పేద ప్రజల ఆశాజ్యోతని, దేశం గర్వించదగిన నాయకుడని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్‌అప్పారావు అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో జగ్జీవన్‌రావు చిత్రపటానికి, అజరయ్యపేటలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే మేకా ప్రతాప్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు పిళ్లా చరణ్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ, లాం ప్రసాదరావు, వ్యవసాయ సలహామండలి నియోజకవర్గ చైర్మన్ పల్లె రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో..

ఆగిరిపల్లి: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో జగ్జీవన్‌రామ్ జయంతిని వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లగాని నరసింహారావు, వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ నాయకులు కాంచనరావు, లక్ష్మణరావు, రవిశేఖర్, సురేష్, ఎంపీటీసీ గోపీనాథ్, మైనార్టీ నాయకులు నాగుల్ మీరా, నెరుసు రాజేష్, వైఎస్సార్ సీపీ మండల మహిళా అధ్యక్షురాలు పావన జ్యోతి సుజనకుమారి తదితరులు పాల్గొన్నారు.

ముసునూరులో..

ముసునూరు: బాబూ జగ్జీవన్ రామ్ బడుగుల ఆశాజ్యోతి అయ్యారని జెడ్పీటీసీ సభ్యుడు వరికూటి ప్రతాప్, స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ పెదగర్ల స్వరూపరాణి పేర్కొన్నారు. కాట్రేనిపాడులో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కంబాల రాంబాబు ఆధ్వర్యంలో ఎంపీపీ ఆర్ కృష్ణకుమారి సుబ్బారావు అధ్యక్షతన బాబూజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి, నివాళులర్పించారు.ముసునూరులోఎంపీటీసీ సభ్యురాలు చీలి లక్ష్మీ అర్లప్ప ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ తొమ్మండ్రు రుద్రయ్య, వెంపటి వెంకటేశ్వరరావు, యువరాజు బాబూజీ విగ్రహానికి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నేత రాపర్ల సుబ్బారావు, సొసైటీ అధ్యక్షుడు యనమదల రాజా, మాజీ సర్పంచ్ సొంగా వెంకటేశ్వరరావు, నేతలు బొబ్బా చెంచారావు, కోన కృపావరం, గుడిమళ్ల ఏసునాదం, కంబాల దాసు తదితరులు పాల్గొన్నారు. లోపూడి, చెక్కపల్లి, వలసపల్లి, రమణక్కపేటల్లో పలు పార్టీల నేతలు బాబూజీ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులర్పించారు.

రెడ్డిగూడెం: రెడ్డిగూడెం ప్రధాన సెంటర్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి బుధవారం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికినివాళులర్పించారు. రెడ్డిగూడెం మండల ఇన్‌చార్జి మల్లాది బాబురావు, ఆటో యూనియన్ ప్రసిడెంట్ గుండ్రు నాని, చాట్ల వెంకటరత్నం, పడిశాల బాబు, చాట్ల రవి, పల్లెపాం రమేష్, పల్లెపాం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు: ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2 ఆధ్వర్యంలో పట్టణంలోని కృష్ణాయూనివర్శిటీ పరిధిలోని పీజీ కేంద్రంలో బుధవారం జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పీజీ కేంద్రం ప్రిన్సిపాల్ ఆచార్య వి.వెంకటరాము నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ అధికారి షేక్ అన్వర్‌భాషా పాల్గొన్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం జయంతి నిర్వహించింది.

ఇబ్రహీంపట్నం: మాజీ ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి థర్మల్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రాజు పూల మాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. చీఫ్ ఇంజినీర్ అశోక్‌కుమార్‌రెడ్డి, పర్యవేక్షక ఇంజినీర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

భవానీపురం(విజయవాడపశ్చిమ): బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుని గొల్లపూడి మైలురాయి సెంటర్‌లోని ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. మైలవరం నియోజకవర్గ శాసన సభ్యులు వసంత కృష్ణప్రసాద్ సూచనల మేరకు గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల అర్పించారు. ఎంపీటీసీ కేతుపల్లి దావీదు, గొల్లపూడి గ్రామ వైఎస్సార్ సీపీ కన్వీనర్ గంగవరపు శివాజి, వైఎస్ ఎంపీపీ వేమూరి సురేష్, యడవల్లి శారమ్మ, మండల వేదాంతరావు, నందిపాముల సత్యం, ధరణికోట రవి తదితరులు పాల్గొన్నారు. పైడూరుపాడు గ్రామంలో మండల అధ్యక్షులు బయ్యారపు రవికిషోర్,మాజీ సర్పంచ్ డొక్కా వెంకటరత్నం, కొమ్ముకూరి ప్రసాద్, దోర్నాల నాగరాజు, పులివర్తి ఏసోబు, జెట్రిపోతుల ఏసోబు, తదితర నాయకులు బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించారు.



ఇబ్రహీంపట్నం ఎన్టీటీపీఎస్‌లో..

తోటమూల(గంపలగూడెం): బాబూజగ్జీవన్‌రామ్ జయంతిని గంపలగూడెం మండల తోటమూలలో బుధవారం వైఎస్సార్‌సీపీ, ఉపాధ్యాయ సంఘాలు, సేవా, దళిత సంఘాల ఆధ్వర్యంలో వేరువేరుగా నిర్వహించారు. వై జంక్షన్లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ కోట శామ్యూల్, పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు గోగులమూడి చెన్నకేశవరెడ్డి, మాజీ ఎంపీపీ కోట దాసు, పార్టీ నాయకులు కోట లక్ష్మీనారాయణ, ఇడుపులపాటి రాంబాబు, అడెపు శ్రీను, కొంగల మోజేస్, కోట కోటేశ్వరరావు, బాధినేని వీరబాబు, నల్లగట్ల బాలు, యరమల రామిరెడ్డి పాల్గొన్నారు. పీఆర్టీయూ, డీపీఆర్టీయూ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



తోటమూలలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

విస్సన్నపేటలో..

విస్సన్నపేట: జగ్జీవన్‌రామ్ జయంతిని బహుజన దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, సర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుడు సిరసాని ప్రకాష్, ఐక్యవేదిక నాయకులు పల్లెపాం లక్ష్మయ్య, గొర్రె లాజరస్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వీరకోటి, రామారావు, దేవకాంతారావు, విశ్రాంత ఉపాధ్యాయులు ధనరాజు, సూరిరాజు కంకట మోహనరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు.



విస్సన్నపేటలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ మెర్సీవనజాక్షి

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

- ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్
- మైలవరంలో గడప గడపకు మన ప్రభుత్వం

మైలవరం: సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన ముందుకు సాగుతోందని మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. మైలవరం గ్రామ సచివాలయం పరిధిలోని దేవుని చెరువులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం ఉదయం, సాయంత్రం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలు వివరిస్తూ బుక్‌లెట్లను అందజేశారు. అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు మైలవరం గ్రామ సచివాలయం-4 పరిధిలో సంక్షేమానికి రూ.23,93,01,167లను ఖర్చు చేశామని ఎమ్మెల్యే వసంత తెలిపారు. దీనిలో రూ.10,20,53,167 నేరుగా సంక్షేమ పథకాలు అమలుకు పేదలకు చెల్లించామన్నారు. నవరత్నాలలో పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణాల కోసం రూ.13,60,50,000 మంజూరు చేసినట్టు వివరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహిళలు తరలి వచ్చి ఎమ్మెల్యే వసంతకు హారతి పట్టి స్వాగతం పలికారు.



మైలవరంలో లబ్ధిదారుడికి బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకట కృష్ణప్రసాద్

పేదల అభ్యున్నతికే పథకాలు

- ఎమ్మెల్యే రక్షణనిధి
- ముప్పిడికుంట్లలో గడప గడపకు మన ప్రభుత్వం

ముష్టికుంట్ల(తిరువూరు): సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. మండలంలోని ముష్టికుంట్లలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. గ్రామంలో వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలను కలిసి ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాలను వివరించారు. వారికి ప్రభుత్వం నుంచి అందిన ఆర్థిక సాయం వివరాల బుక్‌లెట్లను అందజేశారు. ప్రతిపక్షాలు సంక్షేమ పథకాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదవర్గాలకు ప్రవేశపెట్టిన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే వివరించారు. పేదల పక్షాన పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, ఎంపీపీ గద్దల భారతి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ బండి రవి కుమార్, గ్రామ పార్టీ నాయకులు శివయ్య, అంజయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ముష్టికుంట్లలో లబ్ధిదారుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి

15 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ

ముసునూరు: అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 15 నుంచి మండలంలోని వేల్పుచర్లలో జిల్లా స్థాయి గ్రామీణ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్-2023 నిర్వాహకులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామీణ క్రికెట్ క్రీడాకారుల కోసం ఏర్పాటు చేస్తున్న టోర్నమెంట్‌లో విజేతల జట్లకు భారీ స్థాయి నగదు బహుమతులు అందజేస్తామన్నారు. రోజూ 12 ఓవర్ల మ్యాచ్‌లు మూడు జరుగుతాయని, ఈ నెల 10 లోపు 99664 92188, 98663 36886, 91216 56989, 79954 26991 నంబర్లకు ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు



వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

ప్రభుత్వ పథకాలు నచ్చాయని వెల్లడి

మైలవరం: ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మైలవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై టీడీపీకి చెందిన కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో రెడ్డిగూడెం మండలం అన్నేరావు పేట గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు తోట శ్రీనివాసరావు, నక్కనబోయిన గోపీ, నక్కనబోయిన గోపీరాజు, గోళ్ళ వెంకటేశ్వరరావు, నక్కనబోయిన వీరరాఘవులుకు మైలవరం మార్కెట్ యార్డు చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, రెడ్డిగూడెం జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అప్పిడి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలో చేరిన వారు గ్రామంలో జరిగే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. అన్నేరావుపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రెడ్డిగూడెం మాజీ ఎంపీపీ మైలమాల కాంతారావు, సచివాలయ కన్వీనర్ మిద్దె సుధీర్, మైలవరం మండల పార్టీ అధ్యక్షుడు జీ వెంకట్రావు, పుల్లూరు పీఏసీఎస్ అధ్యక్షుడు చిలుకూరి రామిరెడ్డి, శీలం ప్రతాపరెడ్డి, మాడపాటి శ్రీనివాసరావు, వీరమళ్ళ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

ముసునూరు: ఈస్టర్ పండుగ సందర్భంగా దైవ కార్యంగా భావించి, వృద్ధులు, వితంతువులు, పేదలకుదుప్పట్లుపంపిణీ చేయడం అభినందనీయమని గోపవరం గ్రామ సర్పంచ్ కంచర్ల వాణి అన్నారు. గోపవరానికి చెందిన విశ్రాంత హెచ్‌ఎం చొప్పెల్లి దేవసహాయం తన కుమార్తెలతో కలిసి స్వగ్రామంలోని 250 మంది వృద్ధులు, వితంతువులు, పేదలకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు.

ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించండి

ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

భవానీపురం(విజయవాడపశ్చిమ): గడప గడపకు వెళ్లి తలుపుతట్టి ప్రభుత్వం చేసిన మంచి గురించి వివరించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పిలుపు ఇచ్చారు. 'జగనన్నే మా భవిష్యత్తు', 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని దత్త కల్యాణ మండపంలో విజయవాడ రూరల్ మండలంలో ఉన్న గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంలో అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. ఏఎంసీ చైర్మన్ కారంపూడి సురేష్, గొల్లపూడి గ్రామ వైఎస్సార్ సీపీ కన్వీనర్ గంగవరపు శివాజి, సహకార బ్యాంక్ చైర్మన్ బొర్రా వెంకట్రావు, వైస్ ఎంపీపీ వేమూరి సురేష్, పైడూరుపాడు సర్పంచ్ సీతారామయ్య, సచివాలయాల కన్వీనర్ల కో ఆర్డినేటర్ గేరా సుమన్ కుమార్, పార్టీ నాయకులు దూళిపాళ శ్రీనాథ్, ధనేకుల చౌదరి, కాటమనేని పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు గృహసారథుల సమావేశం

నూజివీడు: నియోజకవర్గంలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు ఈ నెల 6న పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయ ఆవరణలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు బుధవారం తెలిపాయి. ఉదయం 9.30 గంటలకు నిర్వహించే ఈ సమావేశంలో ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం

రెడ్డిగూడెం: స్థానిక ప్రధాన సెంటర్ వద్ద మదర్ థెరిస్సా సొసైటి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సేవారత్న నేషనల్ అవార్డు గ్రహీత మల్లాది ప్రసాదరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ ఎం.పాల్ బుధవారం ప్రారంభించారు. పాల్ మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని పేర్కొన్నారు. రెడ్డిగూడెం సర్పంచ్ మల్లాది రాణీ, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, పత్తిపాటి ఇమ్మానుయేలు, ప్రభాకరరెడ్డి, పి.అంథోని,ఎం జగదీష్, పి.దిలీప్, వెంకటరత్నం, ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.